# రెండు శవాలు

## రావి కొండలరావు

తొలికోడితో లేచి, తన వంగతోటకు నీళ్ళు పట్టుకుని, అలసిపోయిన శరీరాన్ని నదిలో ముంచాలని, నదివేపు దారితీస్తూ...దారిలోవున్న పాడుబావిలోకి అనుకోకుండా ఓసారి తొంగిచూసి...వులిక్కిపడి, తలలాక్కుని...మళ్ళీ కళ్ళు అంతవి చేసుకొని చూసి కెవ్వుమన్నాడు రంగయ్య! రంగయ్యకు ఒంటిమీద స్పృహ తప్పినట్లయింది. తనుచూసింది నిజమా కలా అనుకున్నాడు. వూపిరీ, పెదవులూ బిగించి మరోసారి బావిలోకి చూశాడు. ఈసారి అతను పూర్తిగా, తెలివిగా చూశాడు—బావి నీళ్లలో తేల్తూ రెండు శవాలు కనిపించినై!......

రంగయ్యకు వొళ్ళు మరింత చెమట పట్టింది. ఏమిటో మాట్లాడబోయినాడు—గట్టిగా అరవబోయినాడు పెదవులు తెరుచుకున్నై గాని, కంఠంలోంచి స్వరం బయటకు రాలేదు. రంగయ్య కొయ్యబారిపోయినాడు—తమాయించుకొని, వెనక్కువచ్చి అటూ ఇటూ చూశాడు. కనుచూపు మేరలో ఎవరూ కనిపించలేదు. కొన్ని ఫర్లాంగుల దూరంలో తనవూరు మాత్రం కనిపిస్తున్నది. రంగయ్య ఏమీ తోచనివాడల్లే, తనను ఎవరో తరుముతున్నట్టుగా ఊరికేసి పరుగెత్తసాగాడు—రొప్పుకుంటూ!

“కసరతు మొదలెట్టావా ఏమిటి రంగయ్యా?” అని ప్రక్కనుంచి నవ్వుతూ పలకరించాడు—కరణంగారి అబ్బాయి వేణు. ఈ పిలుపుతో రంగయ్య, తన కాళ్లకు బంధాలు పడ్డట్టు తక్కున ఆగాడు.

“ఘోరం చినబాబూ—ఘోరం” అన్నాడు రంగయ్య బావికేసి చూస్తూ.

వేణు ఏమిటని ప్రశ్నించేలోగానే రంగయ్య చెప్పసాగాడు—

“పెందలకడలేచి ఎవళ్ళ మొహం చూశానోగాని-రామరామ.... నూతికాడికెళ్లి లోపలికి తొంగిసూద్దును-రెండు సెవాలు బాబూ రెండు—” అన్నాడు తడతడుతూ.

వేణు అగమ్యంలోపడ్డాడు. “ఏమిటి రంగయ్యా—శవాలా? బావిలోనా?” అంటూ పరుగెత్తసాగాడు. వెనకాలే రంగయ్యా పరుగెత్తాడు. ఇద్దరూ బావిగట్టుమీదనుంచి లోపలికి తొంగిచూశారు—నిశ్చలంగా రెండు శవాలు—ఒకటి మగ, ఒకటి ఆడ—ఒకదాన్నొకటి ఒరుసుకుంటూ పాడు నీళ్ళలో తేలివున్నై!

* * *

ఒక్క గంటసేపట్లో, వూరువూరంతా ఆ వార్త పాకిపోయింది. “వూరవతలవున్న పాడుబావిలో రెండుశవాలు” అన్నవార్త గాని-రెండోమాట వూళ్ళో వినిపించలేదు. సగంవూరంతా బావిప్రాంతాలకు వచ్చింది. ఆడవాళ్ళూ, మగాళ్ళూ, ముసలాళ్ళు అంతా చేరి, ఓసారి బావిలోకి తొంగిచూసి—“రామ రామ” అనో, ‘నారాయణ’ అనో అనుకుంటున్నారు.

“ఏమిచోద్యమమ్మా” అన్నది వెంకమ్మ, చుక్కమ్మతో.

“పోయేకాలం కాకపోతేనూ- హాయ్యో” అని నోరునొక్కుకున్నది చుక్కమ్మ.

“కలియుగం” అన్నాడు నరసింహులు నారాయణతో.

“ఎవడికి పుట్టినబుద్ధి చెప్మా యిది?” అన్నాడు నారాయణ.

“భార్యాభర్తలిద్దర్నీ గొంతులునొక్కేసి నూతిలో పారేశాడు. వీడిచేతులు పడిపోనూ-వీడికి చేతులు ఎట్లావచ్చాయో” అనుకున్నది సుబ్బమ్మ.

“హత్యలా! ఆత్మహత్యలా!” అనుకున్నాడు వెంకటేశ్వరు; డిటెక్టివ్ సాహిత్యం తనపై ప్రసరించిన జ్ఞానకిరణాల వల్ల:

“ఇదేదో భగ్నప్రేమ” అని వాపోయాడు ప్రణయకథల పాఠకుడు సుబ్బారావు.

పాడుబావిలో రెండు శవాలవార్త, పక్కవూళ్ళకు కూడా పాకింది. ఇసకవేస్తే రాలనంతగా జనం పోగయినారు. అంతటా హడావిడి, కోలాహలం, పెద్దగా గోల—కేకలు!!

ఊళ్లోవున్న అంతమంది చేరారుగాని—ఆ శవాల ముఖాలు సరిగా తెలియకపోవటంవల్ల ఎవరూ గుర్తుపట్టలేదు. ‘ఎవరు చెప్మా. ఎవరు చెప్మా!’ అనుకున్నారు. ఎవరూ ఏడుస్తూరాలేదు కాబట్టి, ఈ వూరువాళ్లు కానేమోనని ఎవరో అన్నారు. ‘దిక్కులేనివాళ్లేమో’ అని ఒకడన్నాడు. ‘ఆకలిచావులు’ అని మరొకడన్నాడు.

మునసబూ, కరణమూ, పోలీసువాళ్లూ వచ్చారు. జనాన్ని దూరంగాతరిమి, అదుపులో పెట్టారు. రెండు శవాల్నీ పైకి తీయించారు. ఒకటి మగవాడు! కుర్రాడే. పాతిక సంవత్సరాలుంటై. పాంటు, చొక్కా వున్నై. రెండోది ఆడశవం. చీర రవికా, చేతికి ఒకటి రెండు గాజులూ వున్నై. వయస్సు ఇరవై సంవత్సరాలుకూడా వుండవేమో!............

కరణంగారి అబ్బాయి వెంటనే, ఆ మగ శవాన్ని గుర్తుపట్టాడు—అది ఆనందరావు అనే యువకుడిది! ఆనందరావును కరణంగారి అబ్బాయి వేణు ఎరుగును. ఇంకోకాయన ఎవరో—ఆ అమ్మాయిని గుర్తుపట్టాడు-తన యింటిప్రక్కనున్న నాగభూషణం భార్య లక్ష్మి.............కొద్దిసేపట్లో ఈ రెండుశవాలూ ఎవరివో వూరంతా తెలిసిపోయింది.

పోలీసువాళ్లు ఈ శవాల్ని పంచాయితీకి పంపారు. శవాల శరీరాలపై కత్తిపోటుగాని, మరేవిధమైన దెబ్బలగుర్తులుగాని లేవు. గొంతు పిసికి నూతిలో పారేసినట్టుగాకూడా అనుమా

నించటానికి లేదు. (శీతంరాత్రి పన్నెండు, ఒంటిగంటలమధ్య ఈ మరణాలు జరిగివుంటాయని, ఆత్మహత్యలు కావచ్చునని నిర్ధారణ చేశారు పంచాయతీవారు. ఆనందరావు జేబులో దొరికింది ఒక ఆస్థమారకం సిగరెట్టు పెట్టె, ఒక అగ్గిపెట్టె, కొన్ని చిల్లరడబ్బులూ దొరికాయి. చీరా, రవికా, గాజాలూ, తలలో రెండు పువ్వులూ మినహా మరేం దొరకలేదు లక్ష్మిదగ్గిర!

ఈ శవాలను వారి బంధువులకు అప్పగించాలని పోలీసువాళ్ళు చూశారు. విన్నవుంటూ ఎవరన్నా వస్తారేమోనని చాలా సేపు నిరీక్షించారు. ఎంతవరకూ ఎవరూ రాలేదు. ఈ ఆనందరావు విషయమై పబ్ ఇన్స్పెక్టరు, వేణూను చాలా ప్రశ్నలు వేశారు.

"ఆనందరావుకు నాకూ పెద్ద స్నేహం ఏమీ లేదు. కానీ, బాగా తెలుసు. సాధారణంగా పఠనమందిరంలో కలుసుకు నేవాళ్ళం. అతను ఒక్కడే ఇక్కడుంటున్నాడు, ఏదో ఆఫీసులో వుద్యోగం చేసుకుంటూ. అతని బసకు నేనెప్పుడూ వెళ్లలేదు కానీ - పెద్ద రోడ్డుకు అడ్డంగావుండే రంగనాధం వీధిలో ఒక చిన్నగదిలో వుంటున్నట్టుగా నాతో చెప్పాడు, హోటల్లో భోజనం. వయస్సు పాతిక సంవత్సరాలుంటై. మనిషి చాలామంచివాడూ, నవీన భావాలు కలవాడూనూ. సిగరెట్టు జోరుగా కాల్చేవాడు. ఎంతసేపూ పుస్తకాలు చదువుకొనేవాడు. ఎంతపిల్చినా పేకాటకుగాని, కారమ్స్ ఆటకుగాని మరో ఆటకుగాని వచ్చేవాడుకాదు. తనకు పెళ్ళి కాలేదనీ, తండ్రి లేడనీ, తల్లి వున్నదనీ, ఆమె ఎక్కడో తన అన్నయ్యదగ్గర వుంటున్నదనీ చెప్పేవాడు. ఇంతకంటే నాకేం తెలీదు," అన్నాడు వేణు

"ఆనందరావు ఎప్పుడూ మీదగ్గిర ఈ అమ్మాయి విషయమై ప్రస్తావించలేదా?" అడిగాడు ఇన్స్పెక్టరు.

"లేదు."

"తనను పెళ్ళి చేసుకోమని వాళ్ళమ్మ వుత్తరాలు రాసే, వాటి మీద ఇతని భావాలు ఎట్లా వుండేవో మీ కేమయినా తెలుసా?"

"నేను కూడా పెళ్ళిసంగతిఅడిగేవాడిని. నవ్వి వూరుకునేవాడు."

"పెళ్ళి చేసుకోవాలనిగానీ, వొద్దనిగానీ ఏమీ అన లేదన్నమాట."

"ఏమీ లేదు."

"ఈ అమ్మాయి ఎవరో మీకు తెలుసా?"

"నాకు తెలీదు. నేనెప్పుడూ చూడలేదు. ఇప్పుడు వినటంవల్ల వీళ్లది ఫలానావీధి అని అనుకుంటున్నాను. ఆ వీధిలో ఒక్కొక్కప్పుడు ఆనందరావు నాకు కనిపించేవాడు!" అన్నాడు వేణు.



"అహాఁ!" అన్నాడు ఇన్స్పెక్టరు. అని, "ఈ బావిలో శవాలను మొదట చూసింది మీరే కదూ?" అన్నాడు.

"కాదు. ముందు రంగయ్య చూశాడు. నాతో చెబితే నేనూ చూశాను."

ఇన్స్పెక్టరు రంగయ్యను కొన్ని ప్రశ్నలడిగాడు. ఉదయాం తను ఈ శవాల్ని ఎట్లా చూడటం తటస్థించినది, వేణుకు ఎట్లా చూపించినదీ వున్నది వున్నట్టుగా చెప్పాడు —రంగయ్య.

## రెండు శవాలు

పోలీసులు ఆనందరావు గదిని వెతికారు. ఆత్మహత్య చేసుకోబోతున్నట్టు ఎక్కడా ఏ వుత్తరమూ రాసి పెట్టబడలేదు. చిన్న గది. గదిలో ఓ చాప, చిన్న పెట్టె, కొన్ని పుస్తకాలూ, కొయితాలూ మినహా చెప్పుకునేందుకు మరేం వస్తువులు లేవు. ఉత్తరాలేవో దొరికాయి గాని—ఈ లక్ష్మిరాసిన వుత్తరాలేవీ దొరకలేదు! మామూలు విషయాలతో స్నేహితులు రాసినవీ, పెళ్లివిషయమై తల్లి రాసినవీ ఆ ఉత్తరాలు!

ఈ విషయం అతని తల్లికి తెలియజెయ్యాలని పోలీసువాళ్ళు ఆమె చిరునామాకోసం ప్రయత్నించారు. లభ్యం కాలేదు. కార్డుపై వూరుపేరు మాత్రం రాసివున్నది. ఆనందరావు ఆఫీసులో పనిచేస్తున్న అతని తోడి గుమాస్తాలకుకూడా వాళ్ళ తల్లి చిరునామా గురించీ, ఇతర విషయాలగురించీ అడిగాడు. తల్లి చిరునామా తెలియదన్నారు—ఇతర విషయాలు వేణు చెప్పినవే చెప్పారు. తనకో ప్రియురాలున్నట్టుగా ఆనందరావు చెబుతూ వుండేవాడనీ, ఐతే ఆమె ఎవరయిందీ తను చెప్పేవాడు కాదనీ ఒక మిత్రుడన్నాడు!

లక్ష్మి విషయమై ఆరాతియ్యగా ఆమె భర్త నాగభూషణం నాలుగురోజులుగా వూళ్ళో లేడని తేలింది! లక్ష్మి పొరుగింటి సూర్యనారాయణా, అతని భార్యా ఈ విషయం చెప్పారు.

"నాగభూషణం మా యింటి ప్రక్కనే వున్నా అతనితో నాకంత స్నేహం లేదు. అసలు నేనే స్నేహితంగా మెలగమలేండి—అతనిదంతా అదోపద్ధతి—" అన్నాడు సూర్యనారాయణ సాగదీస్తూ.

"ఏమిటా పద్ధతి?" అన్నాడు ఇన్స్పెక్టరు.

"అంటే ఏముందీ—మనిషిదగ్గిర కలుపుగోలుతనం, మంచితనం ఏమీ లేదు. ఎప్పుడో ఇంటికి వస్తాడు—భార్యపై ఏదో కేకలు వేస్తాడు—తిడతాడు..."

"అతని వుద్యోగం?"

"ఉద్యోగం ప్రస్తుతం ఏమీ లేదు. నెల రోజులనుంచీ ఖాళీగానే వుంటున్నట్టున్నాడు. వేళకు వెళటం రావటం ఏమీ లేదు. అంతకుపూర్వం ఏదో మిల్లులో గుమాస్తాగా వుండేవాడు."

"లక్ష్మి ఎట్లాంటిమనిషి?" అన్నాడు ఇన్స్పెక్టరు.

"లక్ష్మి మంచిపిల్లే. నాతో చనువుగా మాటాడుతూ వుండేది. 'పిన్నిగారూ' అంటూ పిల్లలాగా తిరిగేది. ఎంతసేపూ ఇంటిపని చూసుకునేసరికే సరిపోయేది పాపం! వాళ్ళ ఆయనంటే దానికి ఇంతా అంతా భయం కాదు?" అన్నది సూర్యనారాయణ భార్య.

"నాగభూషణం ఎక్కడికి వెళ్లాడో తెలీదా?" అన్నాడు ఇన్స్పెక్టరు.

"తెలీదండీ. నాలుగురోజులయింది. వూళ్లో లేడు. ఎక్కడికో పనిమీద పొరుగూరు వెళ్లాడని మాత్రం లక్ష్మి చెప్పింది. ఏవూరు అని నేనడగలేదు సుమా—నాకెందుకా గొడవలు?" అన్నది సూర్యనారాయణ భార్య.

"సరే, నాగభూషణం వూరువెళ్లి తిరిగి రాలేదన్నమాట కదూ?"

"నాకు తెలిసినంతవరకూ రాలేదనే అనుకోవాలి" అన్నాడు సూర్యనారాయణ.

లక్ష్మి ఇల్లంతా వెతికారు. ఒక చిన్న గదీ, వంటయిల్లూనూ. వంటయింట్లో కొద్ది పాత్రసామగ్రి, గదిలో రెండు చింకి చాపలూ రెండు చీరలూ, ఏవో పుస్తకాలూ, పాతపత్రికలూ తప్ప ఇంకేం లేవు. పాత వుత్తరాలేవో దొరికాయిగాని—ఆనందరావు లక్ష్మికి రాసినవి ఏవీ దొరకలేదు!


పోలీసువాళ్ళు నాగభూషణానికి అతని భార్య మరణం విషయం తెలియజెయ్యాలని పొరుగూళ్లు చూశారు—జాడే లేదు!

* * *

ఊళ్లో ఎక్కడచూసినా నాపిలో తెలిన


ఆంధ్రదేశపు

ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.



అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో

* యినుప పెట్టెలు
* ఉక్కు బీరువాలు
* క్యాష్ బాక్సులు
* ఆఫీసుర్యాకులు

సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్ర సేఫ్ కంపెనీ,

షో రూము: సరస్వతీటాకీస్ రోడ్, విజయవాడ-1.

వర్క్ షాపు: మునిసిపల్ ఆఫీస్ రోడ్, విజయవాడ-1.

బ్రాంచి: ప్రకాశంరోడ్, విజయవాడ-2.

శివా కమ్మర్షియల్ కార్పొరేషన్, విజన్వీ స్టేషన్‌రోడ్, గుంటూరు.

NVKRAdvtg

మా సేఫ్ డిపాజిట్ లాకర్లు

మంచి రక్షణ నిచ్చును.

సైట్ సేఫ్

పొద్దుపోయిన తరువాత వసూళ్ళకు ఉదయం వరకు రక్షణ నిచ్చును.

వివరములకు:

మేనేజరు,
ముఖ్య కార్యాలయం,

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్.



"మంఘారికి వెలెక్ట్రీ వస్తాదంట—
అయితే నా పనేమవుతాదో!"
—చిత్రకారుడు : సి. చిన్నారావు]

రెండుకేవాల విషయమే చర్చ! కరణంగారి చావిడిలో, మునసబుగారి వాకిట్లో, పాక్కలో, హోటళ్ళలో, వూరు వూరంతటా ఇదేవిషయం!

"ఆనందరావు లక్ష్మిని గాఢంగా ప్రేమించాడు. అందుకు సందేహంలేదు. లక్ష్మికి పెళ్ళికాకపూర్వమే ఆనందరావు ఆమెను ఎరుగునట-తెలుసా?"

"అవునూ-వాళ్ళు తెలీదా యేమిటి? వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకోవాలని చాలా ప్రయత్నించారు. పరిస్థితులు అనుకూలించలేదు. లక్ష్మితండ్రికి ఆనందరావుమీద ఇష్టంలేదు. ఆ కారణచేత ఆమెను నాగభూషణానికి ఇచ్చారు. ఈ వూళ్ళో నాగభూషణానికి వుద్యోగం—లక్ష్మి ఇక్కడికి వచ్చింది. ఆమెతోపాటే ఆనందరావూ మకాం మార్చాడు—"

"చాలా రోజులవరకూ నాగభూషణం ఈ విషయం ఎరగడు. ఈమధ్యనే తెలుసుకుని, లక్ష్మిని నానా తిట్లూ తిట్టి, చావబాదాడు. ఆనందరావును హతిమార్చాలనుకున్నాడు—"

ఈ సంగతి తెలుసుకుని, ఇదరూ ఆత్మహత్య చేసుకోవాలని నిశ్చయించుకున్నారన్నమాట....'ప్రేమ' ఎంత పనయినా చేయిస్తుంది..."

"దీని మొహం ఈడ్చా—దీనికేం పోయే కాలం...కట్టుకున్న మొగుడంటూ వుంటూ వుంటే వాడిని కాదని వెధవవేషాలు..."

"కలియుగం ఒదినగారూ-వింటున్నాం కాదూ ఇలాంటి విషయాలు? ఇందులో ఆశ్చర్యం ఏముంది?" అన్నది ఒకామె.

"అసలు, ఇద్దరూ ఆ రాత్రి నూతిదగ్గర కలుసుకుందామనుకున్నారట — ఎవరో వస్తున్న అలికిడికాగా, నూతిలోకి దూకేశారట" అన్నది రెండో ఆమె.

మరోకామెఅన్నది-"అంత పిచ్చివాళ్ళేం కాదులెండి. తెగించిన వెధవలకి మనిషి అలికిడి లక్ష్యమూ ఏమిటీ-ఏమో- చచ్చారు. ఫీడాపోయింది. ఇలాంటి పాపాత్ములు బతికితే భూమాతకూ. మనకూ బరువే!" అన్నది.

"కాని- లక్ష్మి ఎన్ని వేషాలు...ఎన్ని వేషాలు...వాళ్ళు మొదట్నుంచీ అనుమానమే దీనిరకం, వ్యవహారంచూసే ఇదేం సంసారప్పిల్లలాగా నాకేం కనిపించలేదు!"

"లక్ష్మిని మీరు ఎరుగుదురా ఏమిటి?"

"ఎరక్కేం- నీళ్ళకోసం వెళ్ళినప్పుడల్లా అక్కడ ప్రత్యక్షం...అబ్బ...ఆసింగారం! ఆ నడకా..."

"పోనీ లెదురూ-ఎవరివ్వెరివాళ్ళకానందం. దానిష్టం- మనకెందుకు?" అన్నది కొత్తగా పెళ్ళయిన ఒక అమ్మాయి, లేచివెళ్తూ.

"దీనిబతుక్కి ఇదిచెప్పటమే..."అన్నది ఒకామె.

"ఎవరీ పిల్ల?"

"మన రాజరత్నం కోడలులే.ఆ-కోడలూ నా మొహమునూ! ఆ కొడుక్కి ఎక్కడో ఉత్తరాదిన వుద్యోగం - ఈ పెళ్ళాంగారు ఇక్కడ నానా వేషాలూ వేస్తు..." అని గొంతుతగ్గించి- "వాళ్ళింటో అద్దెకున్నాడు లే ఓ కుర్రాడు- వాడిని పెట్టుకుని..." అన్నది.

"రామ రామ...ప్రపంచంఅంతా ఒకలా వుంది...మా రోజుల్లో మండిపోతున్నాయంటే మండవూ మరి?"

*　　*　　*

లక్ష్మి ఇంటిప్రక్కనవుండే సూర్యనారాయణ నాగభూషణాన్ని తిట్టసాగాడు. నాగభూషణం ప్రవర్తనవల్లే లక్ష్మి ఇట్లా తయారయిందన్నాడు—

"ఏడు పెందరాళే కొంపకుజేరుతూ, వేళపట్టున ఇంటివద్దవుంటూ పెళ్ళాన్ని అదుపులో పెట్టుకొవ్వరా?- అందుకే విడినిచూసే దానికీ మంట! ఏవో డబ్బులు తెచ్చే వాడు- తాగేసి. అర్ధరాత్రి కొంపకుజేరేవాడు..."

"మీబుద్ధికి మీరూ అనడమే-వూరుకుందురూ-మీరు మాత్రం పెందరాళే కొంపకు జేరుతున్నారా-తిండి తింటున్నారా-మీకదిగో-ఆముండ వున్నంతకాలం..." అన్నది అతని భార్య.

'దానిసంగతే విన్ను ఎత్తొద్దన్నాను చచ్చినట్టు పడివుండు-లేకపోతేపో" అని లేచాడు సూర్యనారాయణ.

"పడేవున్నాను. అంతబంగారమూ మీకింద తగలబెట్టి-ఇదిగో నీ తీనోరూ మూసుకొని ఇలా నిలబడ్డాను-"అన్నది కుడిలోంచి నీరు గుక్కుతూ, సూర్యనారాయణభార్య.

'నోర్ముయ్-ఏడుసావేం! నువ్వు ఆ నూతిలోపడిచావు-ఆ లక్ష్మితో పాటు."

'అలాగేచస్తాను...పాపం...దాని చావు తల్చుకుంటే నాగుండె బద్దలయిపోతుంది. చక్కదనాలపిల్ల...ఒకరిజోలీ, బాధా అక్కరేనిపిల...ఇంతపనికి ఎట్లా తెగించిందో అమాయకురాలు...ఆవెధవఎవడో ఏంమందు పెట్టాడోగాని-''

"ఇదేంతక్కువదా ఏమిటే-నువు దాన్ని సమర్థిస్తావెందుకు? ఇది నన్నే వలో వేసుకుందామని చూసిందిగా!'' అన్నాడు సూర్యనారాయణ గొప్పవాడల్లా.

*　　*　　*

లక్ష్మి ఆనందరావుల చావులగురించి ఇటూ రకరకాలుగా చెప్పుకోసాగారు. ఆత్మహత్యలని కొందరూ, పోలీసువాళ్ళు కాదంటున్నా 'హత్యలే' అని కొందరూ మాట్లాడసాగారు. ఆనందరావు గురించీ లక్ష్మిగురించీ పోలీసువాళ్ళు వీలయినన్ని వివరాలు సేకరించారు. సేకరించిన వివరాలనుబట్టి వీళ్ళిద్దరూ గాఢప్రేమికులేనని తేలున్నది. నాగభూషణానికి తెలిసేరభసఅవుతుందనీ, లోకం ఆడిపోస్తుందని ఇట్లా బలవంతపు చావులు చచ్చారనీ పోలీసుల భావన.

బావిలో శవాలు దొరికిన ఆ సాయంత్రం వరకూ పోలీసులు ఆ కళేబరాలను అట్లాగే వుంచారు. వాటి బంధువులకోసం ప్రయత్నించి, ఎవరూ అప్పటో వచ్చే సూచనలు కన్పించకపోగా వాటిని దహనపర్చారు.

*　　*　　*

ఆ సాయంత్రం పోలీసు స్టేషనుకు ఒక పాత్కుం వచ్చింది. వూరు చివర వుంటున్న ఒకాయన, లక్ష్మి ఆనందరావూ కలిసి క్రితం రాత్రి అటువెళ్ళటం చూశానన్నాడు. "అదే రంగు గుడ్డలు - వాళ్ళేలెండి. ముఖాలు నేను చూడలేదుగాని - సర్దాగా కబుర్లు చెప్పుకుంటూ పోతున్నారు."

అతన్ని పోలీసులు మరేవో ప్రశ్నలు వేశారు. అతను సమాధానాలు ఇచ్చాడు.

"ఆత్మహత్య చేసుకుందామని అనుకునే వాళ్ళు అంత సరదాగా వెళ్తారా" అనుకున్నాడు ఇన్స్పెక్టరు. ఈ సరదాగ వెళ్టాన్ని బట్టిచూసే ఆత్మహత్య చేసుకుందామనే వుద్దేశం వీళ్ళకు లేనట్టుంది. ఏమయినా వీళ్ళ చావులగురించి రకరకాల భోగట్టాలు వినవస్తున్నై. ఇందులో ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో ఏమీ తేలటంలేదు! ఆఖరికి పోలీసువాళ్ళు ఒకటి కావచ్చునను

# ★ రెండు శవాలు ★

కున్నారు. ఏమిటంటే— నాలుగు రోజులుగా నాగభూషణం వూళ్లో లేడు. వెళ్లే ముందు భార్యతో పోట్లాడి వెళ్లాట. ఆ తర్వాత రానే లేదు. లక్ష్మీ ఆనందరావూ సాధారణంగా వూరవతల బావి గట్టుమీద కలుసుకుంటూ వుండేవారు కాబోలు- అందుకని నాగభూషణం తను వూళ్లో లేనట్టు నటించి, వూళ్లోనే ఎక్కడో వుంటూ, రాత్రి వూరవతల వీళ్లకోసం ఎదురుచూస్తూ, ఆ రాత్రి అక్కడికివచ్చి వాళ్లు గట్టుమీద కూచుని వుండగా, నాగభూషణం వెళ్లి, ఇద్దర్నీ బావిలోకి తోసేసి, తనమానాన తాను పారిపోయి వుంటాడు! ఆ తొయ్యటంలో వాళ్లు కేకలు వేసినా, వూళ్లో వాళ్లకు వినిపించటానికి—దూరం కాబట్టి, అస్కారం లేదు- ఇదే కావచ్చునని చాలామంది అభిప్రాయపడ్డారు. ఏమయినా, ఈ నాగభూషణాన్ని వెతికి తెస్తేనేగాని, విషయం తేలదు. అందుకని పోలీసువాళ్లు నాగభూషణంకోసం ఆరాత్రినుంచే తీవ్రంగా గాలించటం ప్రారంభించారు!

*    *    *

భూలోకం విడిచి పైలోకానికిపోతూ రెండు "ఆత్మలు" గగన మార్గంలో దగ్గరగా కలుసుకున్నై. చాలా దూరంనుంచీ ఆ రెండూ దూరదూరంగా కలిసే వస్తున్నై. ఒక రోజంతా అట్లా ప్రయాణంచేసిన తర్వాత ఒక 'ఆత్మ' తెగించి మరో ఆత్మను ప్రశ్నించింది.

"ఎవ్వరునువ్వు?"

రెండో ఆత్మ సమాధానం చెప్పలేదు- ఎందుకో విచారంగా వున్నది.

"ఇదిగో-నిన్నే-నువ్వు ఎవరో చెబుదూ కాస్త" అన్నది మొదటిఆత్మ మళ్లీ.

రెండో ఆత్మ నెమ్మదిగా అటు తిరిగి- "అంత తెలుసుకోవాల్సిన అవసరం ఏముంది?" అన్నది.

"కాదు వూరికే కాస్సేపు మాటాడుదూ- మనస్సేం బాగాలేదూ."

"నేనేమీ మాట్లాడేస్థితిలో లేను. నా మనస్సు అంతకన్న చిరాగ్గావున్నది."

"అందుకనే ఇద్దరమూ కాస్సేపు మాట్లాడుకుందాం- ఆ చిరాకులు మరచిపోతాం"

"ఐతే విను. నాపేరు లక్ష్మి-మాది ఫలానా వూరు" అన్నది ఆ ఆత్మ.

"ఏమిటి-నీపేరు లక్ష్మా! ఆ ఫలానా వూళ్లో బావిలోపడి చచ్చిన లక్ష్మివి నువ్వేనా?"

"అవును నేనే నువ్వు ఎవరు-అంత ఆశ్చర్యపడుతున్నావు?"

"నాపేరు ఆనందరావు- నువ్వు చెప్పిన వూరివాడినే"

"ఆఁ ఆనందరావ్! నువ్వేనా ఆనందరావ్‌వి" అన్నది ఇంకా ఆశ్చర్యంగా లక్ష్మి.

ఆనందరావు ఆత్మ అవునన్నట్లు అల్లల్లాడింది.

రెండు ఆత్మలూ దగ్గరకు వచ్చినై.

ఆనందరావు ఆత్మ నవ్వింది-నీరసంగా

"ఏం? అన్నది లక్ష్మి ఆత్మ.

"కాదు-మన వూళ్ళో మనలను గురించి చెప్పుకుంటున్న కబురు నువు విన్నావా?"

"వింటూనే వున్నాను. అందుకే మనస్సు చిరాగ్గా వుందన్నాను."


"ఏం లోకం! ఏం మనుషులు!!" అన్నాడు ఆనందరావు.

"తెలిసివున్నట్టు ఎన్నెన్ని భోగట్టాలు— ఎంతెంత మాటలు!" అన్నది లక్ష్మి.

"సరే కాని, నిన్ను నేనెప్పుడూ చూడనే లేదే!"

"అదే ఆశ్చర్యం. నేనుకూడా నిన్నెప్పుడూ చూసనేలేదు. ఐనా మనం ఇద్దరం కలిసి ఆత్మహత్య చేసుకున్నామటగా!" అని ఫక్కున నవ్వింది లక్ష్మి.

(186-వ పేజీ చూడండి)



KIRLOSKAR ELECTRIC CO. LTD.
BANGALORE-3.
Sole Agents
PARRY & CO. LIMITED
MADRAS, BOMBAY,
CALCUTTA, NEW DELHI.

# ★ రెండు శవాలు ★

(124-వ పేజీ తరువాయి)

ఆనందరావూ నవ్వాడు—"నువ్వు నాకు రాసిన వుత్తరాలలోనేమట—నా గదంతా చిందరవందర చేశారు. ఒక్కసారి క్రిందికి దిగివెళ్ళి 'నా గది ఇలా చెయ్యటానికి మీకేం అధికారం వుందని అడగాలనిపించింది," అన్నాడు.

"ఈ మనుషులకి మరేం పనిలేదనుకుంటా. వున్నదీ, లేనిదీ కల్పించి మాట్లాడుకోటంలో వాళ్ళకెంత ఆనందం!"

"అదే—ఒక మగాడూ ఆడదీ ఒక బావిలో చచ్చారనగానే—ఎన్ని కథలు అల్లారు—ఎన్ని అబద్ధాలు ఆడారు—అసలు లోకమే అంత! ఉదాహరణకు చెబుతా విను. నేనొకరాత్రి ఏదో ఆలోచించుకుంటూ పార్కులోకి వెళ్ళాను. అక్కడ ఎవరో మాట్లాడుకుంటున్నారు. నాకు ప్రశాంతత కావలసి వచ్చింది. అందుకని ప్రక్కనేవున్న స్త్రీలపార్కులోకివెళ్ళాను. సాయంత్రమే అది ఖాళీ ఐపోతుందిగా మరి! నా రాక చూసి ఆ తోటమాలివాడు ఎగిరాడు—ఆడవాళ్ళ పార్కులో ఈ రాత్రివేళ నీకేంపని?" అన్నాడు. 'ఎవరైనా తమ్మని చెప్పావ్?' అని అడిగాడు. నాకు ఒళ్ళు మండిపోయింది.—చెప్పుతో ఒక్కటి ఇచ్చుకుందామన్నంత కోపం వచ్చింది. 'ఈ పార్కులోకి ఏ సేమ్రాలం సదుద్దేశంతో వచ్చారని ఎందుకు అనుకోవూ?' అని అడిగాను. 'వీల్లేదు' అన్నాడు వాడు. సదుద్దేశమే పనికిరాదంటాడు.—అర్ధరాత్రివేళ స్త్రీల పార్కులోకి వెళ్ళటం అంటే అందులో సదుద్దేశం ఎక్కడ వుందంటాడు. లేనిపోని మాటల్ని అన్నాడు. నా మీద ఎన్నికథలో కల్పించటానికి సిద్ధపడ్డాడు. నేను వెనక్కు తిరిగి చూడకుండా బయట పడ్డాను. అటువంటిది—ఒక బావిలో ఒక ఆడశవం, మగశవం కనిపిస్తే కథలు రావూ! అన్నట్టు వాడెవడో అంటాడు—మనిద్దరం నవ్వుతూ వెళ్తూవుంటే చూశాట! ఇట్లా నిందగా మాట్లాడటంలో గొప్పతనం వుందనుకుంటారు కాబోలు! అసలు ఆ వేణుగారు—నాతో అంత స్నేహితంగా మెలిగి, అంటాడూ—నన్ను వాడు చాలాసార్లు మీ వీధిలో చూశాట్ట—వెధవని పాతిపెట్టాలి!" అన్నాడు ఆనందరావు.

"నామీద చూశావా—మా పొరుగింటి సూర్యనారాయణ ఏమన్నాడో—అతన్ని నేను తండ్రిలాగా భావించుకునేదాన్ని—వాడిని నేను వలలో వేసుకుందామని చూశానుట—వాడి భార్య మాత్రం మంచిదే. వాడుమాత్రం దొంగముండాకొడుకు! నేను పోకిరీ దాన్నట—వేషాలు వేస్తానుట—వంకవాచీనట—అబ్బబ్బ... ఈ ఆడంగులకు మరేం పనిలేదు—ఛీ ఛీ ..." అన్నది లక్ష్మి.

"మనిద్దరం నీపెళ్ళికాక పూర్వంనుంచీ ప్రేమికులమటగా" అని నవ్వాడు ఆనందరావు.

"వళ్ళకార్థం" అని లక్ష్మీ కూడా నవ్వింది. వాళ్ళ గురించి వూళ్ళో చెప్పుకున్న కబురూ, కథలూ తిరిగి చెప్పుకున్నారు—నవ్వుకున్నారు—కోప్పడారు—తిట్టారు—ఈ లోకాన్నీ ఈ మనుషుల్నీ నమిలి మింగేద్దాం అనుకున్నారు!

"ఇంతకు అసలు నువు ఎలా చచ్చిపోయావు? ఎందుకు చచ్చిపోయావు?" అన్నాడు ఆనందరావు.

"మా ఆయన నాగభూషణం అని విన్నావుగా. మేము చాలా బీదవాళ్ళం. ఆయన అట్టే చదువుకోలేదులే. ఏదో చిన్న వుద్యోగం చేస్తూ వుండేవారు. ఆ వచ్చిన డబ్బులు మా తిండికి చాలేవి కావు. నాకు పెళ్ళయి ఎన్నాళ్ళో కాలేదు. తర్వాత కొన్నాళ్ళకు మా ఆయన్ని వాళ్ళు ఆ పనిలోంచి తీసేశారు. మాకు తినటానికి మెతుకులు లేకపోయినై. ఇంట్లోవున్న గిన్నె, చెంబూ అన్నీ అమ్ముకుతిన్నాం. ఆయన ఎంత తిరిగినా ఎవడూ వుద్యోగం ఇవ్వలేదు. ఒక్క రోజు ఏదో కూలిపనిచేసి, కొన్ని అణాలు తెచ్చి ఇచ్చేవారు. ఇట్లా చాలా బాధలు పడ్డాం. దరిద్రం అంతా మా కొంపలోనే వున్నట్టు కనిపించింది. ఆఖరుకు మా ఆయన, నాలుగు రోజులుగా తిండి తిప్పలేక ఇంటికి వచ్చి—"నేను ఎక్కడికో పోతున్నాను. నా గురించి నువు బెంగ పడమాకు. బ్రతుకు వుండి, సుఖంగావుంటే తిరిగి వస్తాను. ఎక్కడికి వెళ్తానో నాకేం తెలీదు"—అన్నారు. నేను ఏడ్చాను. వెళ్ళొద్దని బ్రతిమాలాను. ఆయన వినిపించుకోలేదు. మాట్లాడకుండా, కుడ్డ ముక్కయినా పైన వేసుకోకుండా చరచరా వెళ్ళిపోయినారు. ఆయన వెళ్ళిపోయిన తర్వాత నాకు మరేం తోచలేదు. ఒక్కతెనూ ఆ గదిలో కూచుని ఏడ్చాను—మొత్తుకున్నాను. ఆకలి బాధకు తాళలేకపోయాను. ఇంట్లో అమ్ముకుందామన్నా ఏమీ లేదు. పైగా అప్పుల వాళ్ళు ప్రాణాలు తీసేస్తున్నారు. మా ఆయన ఏమైపోయారో నాకు తెలీదు. ఈ దారిద్ర్యంలో ఆయన బ్రతికివుంటారని నమ్మకం ఏమిటి? ఏవేవో ఊహించాను. ఆయనకూడా లేకుండా తిండిలేక బాధపడుతూ శవమలే ఎందుకు—ఎవరికోసం ఈ బ్రతుకని అనిపించింది. నిన్న రాత్రి పిచ్చెత్తినట్టయిపోయాను. బాగా పొద్దుపోయాక, అర్ధరాత్రివేళ ఇంటి తలుపు దగ్గరగా జేరవేసి పూరవతిల పాడుపడిన బావిదగ్గరకు వెళ్ళాను. చావాలని నిశ్చయించుకున్నాను. మా ఆయన తిరిగివస్తే—ఒకసారి ఏడుస్తారు. అంతేగా! ఏమయినా బ్రతకటానికి నాకిక ధైర్యం లేకపోయింది. ఆయన్ను సుఖంగా వుంచమని దేవుణ్ణి ప్రార్థించి, ఆ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాను. ఇదీ నా చావుకథ. ఇటువంటి పరిస్థితులలో నేను దిక్కుమాలి చావు చస్తే—ఏ ఒక్కడూ జాలిపడేవాడు లేడు కదా—నా మీద ఎన్ని నిందలు మోపుతున్నారో. ఎన్ని కట్టుకథలు అల్లుతున్నారో చూశావా—" అన్నది లక్ష్మి.

ఆనందరావు 'ఆత్మ'—నిట్టూర్చినట్లు కదిలింది.

"ఐతే నువ్వు ఆత్మహత్య చేసుకున్న తర్వాత నేను చచ్చానన్న మాట! నా కథ విను. నేను ఒక ఆఫీసులో గుమాస్తాను. నాకూ కొన్ని సరదాలూ వ్యసనాలూ వున్నయ్యనుకో. ముఖ్యంగా పెళ్ళి విషయం. మా అమ్మ నన్ను త్వరగా పెళ్ళి చేసుకోమని రాస్తూ వుంటుంది. నేను ఎవ్వర్నీ ప్రేమించలేదు—నాకు ప్రేమలో నమ్మకమూ లేదు. కాని—చేసుకోవచ్చని వూరుకున్నాను. పైగా ఈ సంపాదన నాకే చాలటం లేదు. ఆమెను కూడా తీసుకొచ్చి—సుఖపడదాం అని వచ్చిన భార్యను—కష్ట పెట్టటం నాకు ఇష్టంలేదు. కాని నిన్నకూడా వో వుత్తరము వచ్చింది—ఎక్కడో పిల్ల వున్నదనీ. చేసుకుంటేనే కాని వీల్లేదనీనూ. నా పరిస్థితి ఎంత చెప్పినా వాళ్ళు అర్థం చేసుకోరు. ఇప్పుడిప్పుడే పెళ్ళి చేసుకుంటే సుఖపడలేనని నేను అనుకుంటాను. చేసుకోకపోతే వాళ్ళకు సుఖంలేదు. ఏం చెయ్యాలో నాకేం తోచలేదు. రాత్రి ఒంటిగంటదాకా గదిలో కూచుని తీవ్రంగా ఆలోచించాను. తల వేడెక్కిపోయింది. లేచి బయటకు వచ్చి, వీధులన్నీ దాటి పూరవతిలకు వచ్చాను. ఆలోచిస్తూనే ఆ బావి గట్టుమీద కూచున్నాను. అప్పటికప్పుడే నీశవం బావిలో వున్నదన్నమాట—ఈ ఆలోచనలో ఏమైందో తెలుసా? అంతా విధి వైపరీత్యం. ఆ సమయానికి నాకు చావు రాసిపెట్టి వున్నది. బావిగట్టు ఎత్తయినదేం కాదుగా—నేనా గట్టుమీద వున్నానన్న ఆలోచన కూడా నాకు లేదు. ఏ బెంచీమీదనో కూచున్నాననుకుని, ఎడమచేతిని వెనక్కు చాచి—ఆన్చి, చేతిమీద జేరబడదాం అనుకున్నాను. గట్టుమీద కూచునే చేతిని చాస్తూ వెనక్కు వంగాను. అంతే; బావిలో పడిపోయాను. పడిపోతున్నప్పుడు పెద్దగా కేక కూడా వేశాను. ఆ అర్ధరాత్రి సమయం

లో ఆ ఊరవతల వాళ్ళకి విన్నవాడెవడు? నాకు ఈతరాదు. బావిలో పడీ పడగానే అడుక్కుపోయాను. కడుపునిండా నీళ్ళు పోయినై. ఉక్కిరి బిక్కిరి అయిపోయాను. కాళ్ళూ చేతులూ కొట్టుకున్నాను. నాలో వున్న ప్రాణవాయువు అయిపోయింది — చచ్చిపోయాను. నాదేం ఆత్మహత్య కాదు. దురదృష్టవశాత్తు వచ్చిన చావు. నువ్వు చావాలని చస్తే, నేను చావాలనుకోకుండా చచ్చాను. ఇదీ జరిగిన విషయం. కాని, తెల్లవారే సరికి — మనశవాలు రెండూ బావిలో కనిపించటంవల్ల — వయస్సులో వున్నవాళ్ళు అవటంవల్ల — ఇంకేముంది? వాళ్ళ కథలకు కావలసినంత ఆస్కారం దొరికింది. ఎక్కడలేనివన్నీ పుట్టించారు. అసలు విషయాలు ఈలోకానికి ఎట్లా తెలుసయ్? తెలిస్తే మాత్రం నమ్మేవాడెవడు? అదికాదు — ఈ రెండు శవాలూ బావిలో కనిపించగానే వెంటనే వీళ్ళకు కలగాల్సింది దురాలోచనేనా? అసలు జరిగినట్టు, 'ఈవిధంగా జరిగి వుండవచ్చునేమో' అని ఒక్కడూ ఆలోచించడే!"

"అట్లా ఎప్పుడూ ఆలోచించరు. అర్ధరాత్రివేళ తనభర్త ప్రాణాలమీదికి వచ్చి ఎవరూ దిక్కులేక పోగా డాక్టరు దగ్గరకు ఎవతైనా వెళ్తూవుంటే 'ఇది ఎవడికోసమో ఈరాత్రి బయల్దేరింది' అని అనుకుంటారే గాని — 'అయ్యోపాపం, ఇటువంటి సమయంలో వెళ్తోంది — ఈమెకు ఏకష్టం వచ్చిందో' అని ఎప్పుడూ ఆలోచించరు!"

"నీచపు బుద్ధి" అన్నాడు ఆనందరావు.

"కాని బావి గట్టుమీద అజాగ్రత్తగా ఎందుకు కూచున్నావు నువ్వు? చూసుకో రాదా?" అని మందలించింది లక్ష్మి.

"సరేలే, అంత జాగ్రత్తవుంటే చావకనే పోయేవాడిని. ఐతే నువు ఆత్మహత్య చేసుకోవటం క్షమించరానిది" అన్నాడు ఆనందరావు.

లక్ష్మి ఆలోకం కేసి చూసింది — "కాదు. ఇటువంటి నీచపు లోకాన్ని వదిలిపెట్టటమే మంచిదయిందని ఇప్పుడు అనుకుంటున్నాను. మా ఆయన లేకుండా నేను మరో రెండు రోజులు ఒంటరిగా బ్రతికానంటే — మరిన్ని అభాండాలు వచ్చిపడేవిగా — ఇంతకూ ఆయన ఎక్కడ వున్నారో — ఏమైనారో..." అన్నది లక్ష్మి జాలిగా.

"ఓ, ఆయన దొరికాడనుకో. అసలు విషయం చెప్పి, నేనీపిల్లిద్దర్ని బావిలోకి తోసి చంపలేదంటాడు — వాళ్ళు వింటారంటావా?"

"వినరు. వినేటంతటి సహృదయం వాళ్ళకుండదు. వాళ్ళంతా నీచంగా జీవిస్తున్నారు కాబట్టి — ఇతరులూ అంతే అనుకుంటారు. ఈనాటికయినా పీడ విరగడయింది — థూ" అన్నది లక్ష్మి ఆ గగనమార్గంనుంచి భూమిమీదకు ఉమ్ముతూ.

"కాదు. నిజం నిలకడమీద తేలుతుందని అంటారు. అట్లా, ఒకవేళ ఈనిజం తెలిశాక మనమీద ఈ అభాండాలూ నిందలూ మోపిన ఈ వెధవల ముఖాలు ఎట్లావుంటై? వీళ్ళందరికీ వరసనా ఉరిశిక్షలు వెయ్యాలి!" అన్నాడు ఆనందరావు క్రోధంగా.

ఆవిషయం గురించి ఆ రెండు ఆత్మలూ మళ్ళీ చర్చించలేదు. ఏవో విషయాలు ఆలోచిస్తూ వెనక్కు తిరిగి చూడకుండా, తాము చేరాల్సిన మరోలోకానికి వడివడిగా పోసాగినై!

★

# లావు అయితే ఏం?

(113-వ పేజీ తరువాయి)

నవ్వూ, వేళాకోళమూ కూడా జనించాయి. చివరికి యజమానికి విజ్ఞానం కలిగింది. వెంటనే యజమాని బోయ్యని పిలిచి, బాబూ, మీరు టిక్కెట్టుకు ఇచ్చిన పన్నెండు అణాలు మీరు తిరిగి తీసుకోండి. మీవద్ద నేను డబ్బు తీసికోను, మీవంటి మహనీయులకు భోజనం పెట్టడంలో మేము ధన్యులమైనాం. హోటల్లో, ఇన్నాళ్ళు చేసిన మా పాపాలు ఇప్పుడు పటాపంచలయిపోయినాయి! భోజనం పెడితే మీవంటి మహాకాయులకే తృప్తిగా పెట్టాలి. బడుగవాళ్ళు మీకు సరిగా పెట్టలేరో లేదో! ఈ బుట్టెడు లడ్డూలు తీసుకొని వెళ్ళి, మీరు భుజించండి ఇక్కడ మిమ్మల్ని చూడడానికి వచ్చిన కందలకొలది జన సమక్షమున తమకు "భోజనప్రియ" అని బిరుదు ఇస్తున్నాను, అంటూ ఒక ఖద్దరుది నీలం... రంగు శాలువను మెడలో వేసి బోయ్యని హోటలు యజమాని సన్మానించాడు!

మొన్న వెళ్ళిన వినాయకచతుర్థి రోజున అఖిల భారత బొండం సంఘం వారు హైదరాబాదులో శ్రీ కైలాసం వినాయకమూర్తిగారి అధ్యక్షతను తమ సంఘం ఇరవై నాల్గవ వార్షికోత్సవం జయప్రదంగా జరిపారు. వైభవంగా నూట ఎనమండుగురు బొండాలు రోషమన్య బ్యాండు సన్నాయిల సమేతంగా రెండువరుసలగా ఊరేగ అనంతరం. సభాస్థలానికి చేరుకుని అక్కడ కొన్ని ముఖ్యమైన తీర్మానాలు ఆమోదించారు.

మొదటి తీర్మానం భారతదేశంలో, బొండా అనదగిన వ్యక్తి నూటికి ఒకడుకూడ ఉన్నట్లు లేనందున, ఈ అరుదైన అడుగునబడ బొండాలకు ప్రభుత్వం, ప్రదేశ్ శాసనసభలలోను, పార్లమెంటులోను ప్రత్యేక స్థానము లుండవలెనని సూచించారు.

రెండవ తీర్మానము ప్రదేశ్ ప్రభుత్వంలోను, కేంద్ర ప్రభుత్వంలోను ఒక స్థానం వీలైతే_"భోజన మంత్రిత్వశాఖ"-బొండాలకే ప్రసాదించవలసిందని సూచించారు.

మూడవ తీర్మానము బొండాలను, పీలవాళ్ళు హేళన చేయడంలో కేవలం భగవంతుని వేళాకోళం చేస్తున్నామన్న సత్యం గ్రహించి, భేదభావం ఇకముందు ప్రదర్శించక సంఘ సామరస్యానికి విజ్ఞాన సంపాదనకు తోడ్పడవలసిందని హెచ్చరించారు.

నాలుగవ తీర్మానం: బొండాలకు పీలవాళ్ళకి ఉండుకున్న ప్రసుత చిల్లర భేదములను బొండాగాను, పీలగాను లేని ఒక హైకోర్టు జడ్జిగారు విచారించి ఉచితమైన (Award) తీర్పు ఇప్పించేటందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయించవలసిందని కోరారు.

అయిదవ తీర్మానం: ఆఫీసులలోగాని, అన్యథాగాని, ఉద్యోగంచేసే బొండా సోదరులకు పరుగెత్తించే పని మాత్రం పురమాయించకుండా పై ఉద్యోగస్తులు కనికరించడం ధర్మంపట్ల, న్యాయంపట్ల చాలా అవసరం అని హెచ్చరించారు.

కాబట్టి, బొండాలు పీలవారికి విరోధులు కారు. ఏమయినా పీలవారి హేళనకు బొండావారు గురిఅవడం కేవలం అన్యాయం. నిజానికి లావుగా ఉన్నవాళ్ళు సన్నవాళ్ళని చూచికూడ హేళన చేయవచ్చు. కాని, ఒండొరులను హేళన చేసుకోవడంలో సమానభావం, మానవత్వం దెబ్బకోవడ ముప్పు ఉంది. కాబట్టి బొండాలూ పీలవారూ, ఇకముందునుండి చేతులూ చేతులూ కలిపి ప్రేమ పురస్సరముగా వ్యవహరించాలి. జై-బొండాలకు జై. ★

★ మకర సంక్రమణము ★

ఉ. వెల్లలు గోడలన్నిటను, వీథుల ముందు నెగళ్లు, నిండ్ల వా
కిళ్లను ముగ్గు బట్టరుగు, గేవల సున్నపు బొట్లు జేగురు
త్వెల్లపు బూసరుల్ పసుపుబూతలు ద్వారములందు కుంకుమల్
వల్లెలు బట్టణాలు గనుపండువు సంక్రమణంపు బండుగన్.

—[శ్రీ వడ్డాది సుబ్బారాయుడు] 1923 ఉగాది సంచిక నుంచి]